**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.08-08-2019న సాయంత్రం గం.04-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/1- విజయవాడ నగరపాలక సంస్థచే విజయవాడ నగరము నందు 2019 కి సంబంధించిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమము నిర్వహించుటకు గాను నగరము లోని 59 డివిజన్ లలోని చెత్తను తొలగించుట మరియు సిల్ట్ ను డంపింగ్ యార్డుకు తరలించుటకు గాను ది.28-12-2018 నుండి ది.01-02-2019 వరకు స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహించుటకు గాను రూ.10,00,000/-లు క్రింది తెలిపిన అధికారులకు అడ్వాన్సుగా ఇచ్చుట జరిగినది.

| క్రమ సంఖ్య | అధికారి పేరు | హోదా | అడ్వాన్సుగా ఇచ్చిన అమౌంట్ |
|---|---|---|---|
| 1 | డాక్టర్ యస్. రాజు | అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ –I | 2,00,000/- |
| 2 | డాక్టర్ కె.మధుసూధన ప్రసాద్ | అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ –II | 2,00,000/- |
| 3 | డాక్టర్ సి.హెచ్. బాబు శ్రీనివాసన్ | అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ –II | 2,00,000/- |
| 4 | డాక్టర్ వి.రామ కోటేశ్వరరావు | అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ –III | 2,00,000/- |
| 5 | డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్ | సీనియర్ మెడికల్ ఆఫీసర్ | 2,00,000/- |

పైన పేర్కొన్న ఆఫీసర్ల పేరుతో అడ్వాన్సులు చెల్లించినందున సదరు ఆఫీసర్లు సంబంధిత వార్డులలో స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహించినందుకు గాను ట్రాక్టర్ల తో చెత్త తరలింపునకు మరియు ఇతర ఖర్చుల వివరములు తెలియజేస్తూ బిల్లులు సమర్పించియున్నారు.

పైన పేర్కొన్న వారలకు అడ్వాన్సు అమౌంట్ గా ఇచ్చిన రూ.10,00,000/-లను అడ్వాన్సు క్రింద ఖర్చు చేసిన మొత్తమునకు మరియు అదనముగా రూ.51,940/-లు ఖర్చు పెట్టిన అమౌంట్ తిరిగి సంబంధిత ఆఫీసర్స్ కు చెల్లించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F1-142039/2018)

2/2- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగముగా కాలుష్య రహితమైనటువంటి బ్యాటరీ కార్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్న అందరు ప్రభుత్వ అధికారులు వినియోగించవలసినదిగా ప్రభుత్వం వారు నిర్ణయించినారు. ది.23-03-2018న M/s.Energy Efficiency Services Ltd., వారితో ఆంధ్రప్రదేశ్ లో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైనటువంటి బ్యాటరీ కార్లను కొనుగోలుచేసి సదరు ఖర్చును నెలవారీ వాయిదా చెల్లింపు పద్ధతిపై నెలకు రూ.20,000/-లు వాయిదా (లీజు రేట్) క్రింద 6 సంవత్సరముల కాల పరిమితి చెల్లించే విధముగా ప్రభుత్వం వారు విజయవాడ నగరపాలక సంస్థకు 24 ఎలక్ట్రికల్ కార్లు (15 మహీంద్ర + 9 టాటా కంపెనీవి) అగ్రిమెంట్ ప్రకారము ఇచ్చినారు. కమీషనర్ గారి ఉత్తర్వుల ప్రకారము పైన తెలియజేసిన 24 ఎలక్ట్రికల్ కార్లను

అధికారులకు కేటాయించబడినవి. కావున, ఈ 24 ఎలక్ట్రికల్ కార్లకు డ్రైవర్లను వినియోగించుటకు 08 నెలలపాటు అనగా ది:01.08.2019 నుండి ది:31.03.2020 కాలంపాటు వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| వరుస సంఖ్య | సిబ్బంది | ది.01-08-2019 నుండి ది.31-03-2020 వరకు | నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | డ్రైవర్లు (24) | 24 X 244 రోజులు = 5856 పని దినములు | 490.00 రోజునకు | 28,69,440.00 |
| | | | | 28,69,440.00 |
| Add: ఇయస్ఐ @ 3.25 % | | | | 93,257.00 |
| Add: ప్రావిడెంటు ఫండ్ @ 13.00% | | | | 3,73,027.00 |
| కాంట్రాక్ట్ కమీషన్ @ 5% | | | | 1,43,472.00 |
| మొత్తము : | | | | 34,79,196.00 |
| లేక మొత్తము : | | | | 34,80,000.00 |

కావున, పైన పేర్కొనబడిన 24 మంది ఎలక్ట్రికల్ కార్ల డ్రైవర్ల యొక్క వేతనాల కొరకు తయారు చేసిన అంచనా వ్యయం రూ.34,80,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V2-113932/2019)

3/3- ది.30-06-2014న పదవీ విరమణ చేసిన పి.హెచ్. వర్కర్, శ్రీమతి దలాయి లక్ష్మి, కోడ్ నెం.2435, పి.పి.ఓ. నెం.2922, గారికి RSP 2015 ప్రకారముగా జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, కృష్ణా, మచిలీపట్నం వారి లేఖ నెం.SAMC/004415/1124/2014-15, Dt.3-6-2019 మరియు Lr.S.A.No./P2/2017-18, Dt.3-06-2019నందు ఈ దిగువ తెలిపిన ఫ్యామిలీ పెన్షను మరియు గ్రాట్యుటి లాభములు నిర్ణయించి పంపినారు.

1) గ్రాట్యుటీ రూ.1,46,718/-లు (Difference).
2) పింఛను రూ.18,550/-లు చొప్పున ది.01-07-2014 నుండి.
3) కుటుంబ పింఛను రూ.18,550/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి తేది.01-07-2019 నుండి రూ.11,130/-లు చొప్పున.
4) కమ్యుటేషన్ రూ.3,84,659/- లు (Difference).

కావున, సదరు గ్రాట్యుటీ లాభములు మరియు పింఛను శ్రీమతి దలాయి లక్ష్మి, కోడ్ నెం.2435, పి.పి.ఓ. నెం.2922 వారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-114189/19)

4/4- ది.30-06-2015న రిటైర్ అయిన శ్రీమతి నోమి కుంచమ్మ, రిటైర్డ్ పి.హెచ్.వర్కర్, C.No.3457, పి.పి.ఓ. నెం.2982 గారికి జిల్లా ఆడిట్ అధికారి, కృష్ణా, మచిలీపట్నం వారి లేఖ నెం.SAMC/4506/P2/2017-18, Dt.03-06-2019 నందు ఈ దిగువ తెలిపిన కమ్యుటేషన్ లాభములు నిర్ణయించి పంపినారు.

1) కమ్యుటేషన్ రూ.7,49,850/-లు.
2) మొత్తము నెలవారీ పెన్షను రూ.19,065/-లకు గాను కమ్యుటేషన్ రికవరీ రూ.7,626/-లుగా మరియు నికర నెలవారీ పెన్షన్ రూ.11,439/-లుగా నిర్ణయించినారు.

కావున, సదరు కమ్యుటేషన్ లాభములు శ్రీమతి నోమి కుంచమ్మ, రిటైర్డ్ పి.హెచ్.వర్కర్, C.No.3457, పి.పి.ఓ. నెం.2982 వారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-108928/19)

5/5- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఆస్తులను సంరక్షించుటకుగాను కమీషనర్ గారి బంగ్లా నందు 3, MBP స్టేడియం సింగ్ నగర్ నందు 3, IGMS స్టేడియం నందు 4, CHRK ఇండోర్ స్టేడియం నందు 2, R.R.నగర్ యం.యం.సి. నందు 1, కొడాలి పున్నయ్య యం.యం.సి. నందు 2, రాజీవ్ నగర్ C.H.C. నందు 2, గురునానక్ నగర్ స్విమ్మింగ్ పూల్ నందు 2, కొత్తపేట ఎమ్.ఎమ్.హెచ్. నందు 3 మరియు సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్ నందు 2, మొత్తము 24 మంది సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించుటకు SCR No:143, Dt:22-06-2019 నందు ఆమోదించియున్నారు. సదరు వర్కర్లను సరఫరా చేయుచున్న గూర్ఖాస్ సెక్యూరిటీ సర్వీసెస్ వారి కాల పరిమితి ది.31-07-2019 నాటికి ముగియుచున్నది. తదుపరి వీరిని 12 నెలలు పాటు కొనసాగించవలసియున్నది. కావున, ఆగష్టు-2019 నుండి జూలై-2020 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| **క్రమ సంఖ్య** | **సిబ్బంది** | **ఆగష్టు-2019 నుండి జూలై-2020 వరకు** | **నిర్ణయించబడిన వేతనము రూ.** | **అంచనా మొత్తము రూ.** |
|---|---|---|---|---|
| 1 | సెక్యూరిటీ గార్డ్స్ | 24 X 12 నెలలు = 288 పని నెలలు | 12,000.00 (నెలకి) | 34,56,000.00 |
| | | | మొత్తము | 34,56,000.00 |
| | Add ఇ.యస్.ఐ @3.25 % | | | 1,12,320.00 |
| | Add ఇ.పి.యఫ్ @ 13.00 % | | | 4,49,280.00 |
| | Add కాంట్రాక్టర్ ప్రాఫిట్ @ 5.00 % | | | 1,72,800.00 |
| | 12 నెలలకు కావాల్సిన మొత్తము | | | 41,90,400.00 |
| | | | | **రూ.41.91 లక్షలు** |

G.O.Rt.No.30, Dt:18-01-2019 మేరకు వాచ్ మెన్లకు నెలకు Rs.12,000/-లు చొప్పున 24 మంది సెక్యూరిటీ సిబ్బందిని సప్లయ్ చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.41.91 లక్షలకు పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.యఫ్.15-123694/16)

6/6- ది.04-07-2018 న మరణించిన పి.హెచ్.వర్కర్, కగ్గా ప్రసాద్, కోడ్ నెం.4891, అతని భార్య శ్రీమతి కగ్గా కోటేశ్వరమ్మ వారి కుమారుడు లకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, కృష్ణా, మచిలీపట్నం వారి లేఖ నెం.SAMC/004966/P2/2019-20, Dt.29-06-2019 నందు ఈ దిగువన తెలిపిన గ్రాట్యుటీ లాభములు మరియు కుటుంబ పింఛను నిర్ణయించి పంపినారు.

1) కుటుంబ పింఛను రూ.11,239/-లు ది.05-07-2018 నుండి,
2) గ్రాట్యుటీ రూ.1,28,610/- లు శ్రీమతి కగ్గా కోటేశ్వరమ్మ (భార్య), రూ.1,28,610/-లు కగ్గా మహేష్ బాబు (కుమారుడు), లకు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ ఫించను రూ.11,239/-లు 05-07-2018 నుండి పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా తేది.03-07-2025 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి తేది.04-07-2025 నుండి రూ.6,738/-లు చొప్పున.

కావున, సదరు గ్రాట్యుటీ మరియు కుటుంబ పింఛను లాభములు భార్య శ్రీమతి కగ్గా కోటేశ్వరమ్మ, W/o.(లేటు) ప్రసాద్, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.4891, పి.పి.ఓ.నెం.4214 వారి కుటుంబ సభ్యులకు మంజూరు చేయుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-109901/19)

7/7- విజయవాడ నగరపాలక సంస్థలోని **18వ డివిజన్ నందు గల ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్థులో 700 చ.అ.లు గల ఆఫీసు ప్రాంగణమును** తమకు లీజుకు కేటాయించవలసినదిగా ది.09-05-2016 నాటి దరఖాస్తు ద్వారా మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ వారు కోరియున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Ms.No.37 ఫైనాన్సు (FMU-TR&B) డిపార్టుమెంటు, ది.07-03-2016న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల భవనముల అద్దెలను ఒక చదరపు అడుగునకు రూ.15/-లుగా నిర్ణయించినారు. ఆ ప్రకారము 732 చ.అ.ల విస్తీర్ణమునకు చ.అ.నకు రూ.15/-లు చొప్పున సదరు ప్రాంగణమునకు నెలసరి అద్దె రూ.10,980/-లు మరియు సదరు అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవా పన్నుతో కలిపి లీజుదారు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు అనగా ది.01-06-2016 నుండి ది.31-05-2017 వరకు లీజు మంజూరును స్థాయీ సంఘము

వారు తీర్మానము నెం.127, ది.27-06-2016 ద్వారా మరియు తదుపరి లీజు రెండు సంవత్సరముల కాలమునకు అనగా ది.01-06-2017 నుండి ది.31-05-2019 వరకు స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.210, ది.19-07-2017 ద్వారా నెలసరి అద్దె రూ.14,640/-లు + GSTతో కలిపి అద్దెను చెల్లించు పద్ధతిపై లీజు పొడిగించటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్థులో 732 చ.అ.ల విస్తీర్ణము గల ఆఫీసు ప్రాంగణమును తమకు కేటాయించబడిన లీజు యొక్క లీజుకాలమును **మరియొక మూడు సంవత్సరముల కాలము పొడిగించవలసినదిగా** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (F & A), ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ వారు ది.24-04-2019 నాటి లేఖలో కోరియున్నారు.

ఇందుపై, పైన తెలియజేయబడిన లీజు ప్రాంగణమునకు మూడు సంవత్సరముల కాలమునకు అనగా **ది.01-06-2019 నుండి** ది.**31-05-2022 వరకు** లీజును పొడిగించుటకు ప్రస్తుత నెలసరి అద్దె రూ.14,640/-లపై 33 1/3% పెంచి అనగా **రూ.19,520/-లు** నెలసరి అద్దెగా నిర్ణయించి, సదరు అద్దెపై లీజుదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వారు నిర్ణయించబడిన రేట్ల ప్రకారము పన్నులు, చార్జీలతో కలిపి అద్దెను చెల్లించు పద్ధతిపై లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారు ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-123384/2016)

8/8- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యు.జి.డి.పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకు గాను ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మరియి గౌరవ దేవాదాయ శాఖా మాత్యులు పర్యటించి ప్రధాన రహదారులను వెడల్పు చేయు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు. మరియు రహదారులను రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న సైడ్ డ్రెయిన్ వరకు వెడల్పు చేసి సైడ్ మార్జిన్లను, పెవర్ బ్లాక్స్ తో నిర్మించ వలసినదిగా కోరియున్నారు. మరియు పాదచారులకు ఫుట్ పాత్ లాగా ఉపయోగపడుతుంది.

కావున, పై తెలిపిన ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించుటకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ మౌళిక సదుపాయములు అభివృద్ధి పరుచుట కొరకు కేటాయించిన రూ.50.00 కోట్ల నిధుల నుండి Head of Account : **2217-05-191-11-07-310-319** నందు చేపట్టుటకు ప్రతిపాదనలను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపవలసి ఉన్నందున ముందుగా స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No | Name of Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Improvements to the Road and Construction of Drains to Convent street from B.R.P Road to Nehru Road in 40th Division in Circle -I area (Rc.E6-123314/2019) | 39,00,000 |

పైన తెలిపిన అంచనాను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియంబులను స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.E6-123314/2019)

9/9- విజయవాడ నగరపాలక సంస్థ నందలి సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటుల నిర్వహణ బాధ్యతలను కెమిస్ట్ కమ్ సూపరింటెండెంట్ (CCS) వారు చాలా కాలము నుండి చూచుట జరుగుచున్నది. CCS పోస్టును నిర్వహించుచున్న శ్రీ. జె. రామ కోటేశ్వర రావు గారు, ది:30-06-2019 న పదవీ విరమణ చేసిన సందర్భముగా నగరములోని సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటుల నిర్వహణ ఇబ్బందులు ఎదురగుచున్నవి. విజయవాడ నగరపాలక సంస్థకు ఒకే ఒక్క CCS పోస్టును గవర్నమెంటు వారు మంజూరు చేయడమైనది. ఈ పోస్టు భిన్నమైనది. ఈ పోస్టుకు B. Sc. (Chemistry) ప్రధాన అంశముగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసియుండవలెను. ప్రస్తుతము CCS భాధ్యతలు ఈ క్రింది విధముగా నిర్వచించడమైనది:

1. రామలింగేశ్వర నగర్ నందలి రెండు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటుల నిర్వహణ
2. ఆటో నగర్ నందలి ఒక సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు నిర్వహణ
3. సింగ్ నగర్ నందలి రెండు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటుల నిర్వహణ

**CCS దినసరి విధులు:**

1. అన్ని సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటుల పర్యవేక్షణ
2. ఇన్ కమింగ్, అవుట్ గోయింగ్ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటుల ఫ్లో నియంత్రణ
3. ఇన్ లెట్ మరియు అవుట్ లెట్ల వద్ద శాంపిల్స్ సేకరణ మరియు లేబరేటరీ నందు పరీక్షలు నిర్వహణ.
4. మోటర్ల మరియు పంపుసెట్ల లాగ్ రిజిస్టర్ల నిర్వహణ.
5. పరీక్షించిన శాంపిల్స్ రిపోర్టుల రిజిస్టర్ల నిర్వహణ.
6. అవసరమైన ఇతర రిజిస్టర్ల నిర్వహణ.
7. క్రింది స్థాయీ సిబ్బంది హాజరు పట్టీల నిర్వహణ

8. ప్లాంటుల నందు అత్యవసర మరమ్మతులను గుర్తించి వాటిని సంబందిత సిబ్బంది ద్వారా నిర్వహించుట.
9. పెద్ద స్థాయి మరమ్మతులను గుర్తించి పై అధికారుల దృష్టికి తీసుకొనివచ్చుట.
10. ప్రతి నెల శాంపిల్స్ సేకరణకు ఆంధ్ర ప్రదేశ్ కంట్రోల్ బోర్డు వారితో సంప్రదింపులు నెరపుట.
11. శాంపిల్స్ రిపోర్టులను పై అధికారుల దృష్టికి తెచ్చుట.

పై విధులు నిర్వహించుచూ శ్రీ. జె. రామ కోటేశ్వర రావు గారు, ది:30-06-2019 న పదవీ విరమణ చేసిన దృష్ట్యా, ఈ స్థానమును భర్తీ చేయుటకు నగరపాలక సంస్థ నందు అర్హులు లేని దృష్ట్యా, ఈ పదవిని రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (RFP) ద్వారా భర్తీ చేయుటకు ఈ క్రింది అర్హతలతో ప్రతిపాదించడమైనది.

1. B. Sc. (Chemistry) ప్రధాన అంశముగా విద్యార్హతలు కలిగియున్న రిటైర్డ్ ఉద్యోగి అయి ఉండవలెను.
2. సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటుల నిర్వహణపై అవగాహన కలిగి వుండవలెను.

పై అర్హతలతో ఒక ఉద్యోగిని నియమించుటకు రూ.30,000/- నెలసరి మొత్తమును అనగా ఒక సంవత్సరమునకు రూ.3,60,000/- లను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు అనుమతితో RFP ను పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఆఫీసు సూచన ఉంచడమైనది.
(ఆర్.సి.సి.ఇ – 106605/2015)

10/10- డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి ఆర్.సి.నెం.20026/48/2019/A1 ది.16-02-2019 సర్క్యులర్ నందు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ (ఎం.పి.యం.డి.పి) ద్వారా ERP Modules సాంకేతిక అంశములను గుర్తించుట మరియు పరిష్కరించుట గాను డేటా ప్రోసెస్సింగ్ ఆఫీసరును కేటాయించినారు. వీరిని కార్వే సంస్థ ద్వారా వేతనము ది:31-12-2018 వరకు చెల్లించినారు.

విజయవాడ నగరపాలక సంస్థ నందు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు సర్క్యులర్ నెం. 20026/48/2019/A1 ది.16-02-2019 ప్రకారం డి.పి.ఓ. ను ది.01-01-2019 నుండి (ERP Revenue Modules) సాంకేతిక అంశములను గుర్తించుట, పరిష్కరించుట మరియు ఉద్యోగస్తులకు శిక్షణ ఇచ్చుట మొదలగు విధులు నిర్వహించుచున్నారు. ది.03-07-2019 న మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు వారి నుండి మెయిల్ ద్వారా మరియొక D.P.O ను విజయవాడ నగర పాలక సంస్థకు కేటాయించుచూ వీరిని ఏదైనా అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ది:01-01-2019 నుండి వేతనములు చెల్లించవలసినదిగా ఆదేశించినారు.

విజయవాడ నగరపాలక సంస్థ నందు ఇద్దరు D.P.O. లు E.R.P Revenue Modules, సాంకేతిక అంశములను గుర్తించుటకు, పరిష్కరించుట మరియు ఉద్యోగులకు E.R.P Revenue Modules నందు శిక్షణ ఇచ్చుటకు వీరి సేవలు అవసరమై ఉన్నందున మొదటి D.P.O. నకు ది.01-01-2019 నుండి ది.31-12-2019 వరకు మరియు రెండవ D.P.O. నకు ది.03-07-2019 నుండి ది.31-12-2019 వరకు వీరి సేవలు వినియోగించుటకు మరియు వీరికి వేతనము (G.O. RT.No.30 ది.18-01-2019) నెలకు రూ.17,500/-లు ESI(1.75%) మరియు EPF(12%) ప్రకారము కాంట్రాక్టు ఏజెన్సీ అయిన M/s.Sierra Software Systems and Solutions వారి ద్వారా చెల్లించుటకుగాను అగు వ్యయము రూ.(12x17,500=210000 + 6x17500=1,05,000/- లు) మొత్తము రూ.3,15,000/- లు జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.సి6-127031/19)

11/11- విజయవాడ నగరపాలక సంస్థలో జరుగుచున్న ప్రాజెక్ట్స్ మరియు సివిల్ పనులను పర్యవేక్షించుటకు గాను ఏర్పాటు చేయబడిన అంతర్గత ప్రాజెక్ట్స్ పర్యవేక్షణ విభాగము (PMU) నందు ఒక సంవత్సర కాలమునకు పని చేయుటకు ఈ క్రింద పేర్కొన్న వారిని ప్రముఖ సంస్థల నుండి కోరి వారిచే సిఫార్సు చేయబడిన వారిని నియమించుటకు ప్రతిపాదించడమైనది.

1. Post Graduate in Civil Engineering (Construction Management Engineer)
2. B. Arch / M. Arch (Landscape Architect)

కావున, క్రింద తెలిపిన రెండు విషయములను అనుమతి మరియు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

1. పైన ప్రతిపాదించిన Post Graduate in Civil Engineering (Construction Management Engineer) & B. Arch / M. Arch (Landscape Architect) ప్రముఖ సంస్థల నుండి సిఫార్సు చేయబడిన వారిని నియమించుట మరియు
2. ఆ నియమించిన ఇద్దరికి నెలకు వేతనము కనిష్టముగా రూ.30,000/-లు అనగా సంవత్సరమునకు ఇరువురికి కలిపి రూ.7,20,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు.

పైన తెలిపిన విషయములను పరిపాలనా ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(ఆర్.సి. సి.ఇ – 127370/2019)

12/12- విజయవాడ నగరపాలక సంస్థలో చేపట్టబడుచున్న ప్రాజెక్ట్స్ మరియు పనులను పర్యవేక్షించుటకు గాను 3 నెలల కాల పరిమితితో ప్రాజెక్ట్ పర్యవేక్షణ విభాగము (PMU) ను స్థాపించుటకు Rc.CE-125525/2019, ది:26-07-2019 ప్రకారము RFP పిలవటం జరిగినది. ఈ ప్రకటన ది:27-07-2019 న ఆంధ్రప్రభ దిన పత్రికలో ప్రచురించుట జరిగినది.

ఈ పని యొక్క పరిధి ఈ క్రింది విధముగా వున్నది:

1. ప్రాజెక్ట్స్ మరియు పనులను పర్యవేక్షించి వాటియొక్క పురోగతి వారము మరియు పక్ష కాలములో తెలియచేయుట.
2. పనులను చేపట్టుటకు మెరుగైన విధానములు తెలియచేయుట.
3. ప్రస్తుత మరియు క్రొత్త పనులకు సంబంధించిన గమనికలు మరియు సాధ్యమైన నివేదికలు తయారు చేయుటలో సహాయము అందచేయుట.
4. డిపార్టుమెంటు మరియు గుత్తేదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి పనులను (పర్యవేక్షించుట) త్వరగా పూర్తి చేయుటకు తోడ్పాటు అందించుట.
5. క్రమముగా పనులు జరుగుచోట్లను తనిఖీ చేసి పనులను పర్యవేక్షించుట.
6. ఈ పని కాలపరిమితిని అర్హత పొందిన సంస్థ యొక్క సేవలను బట్టి మరికొంత కాలం పెంచుట జరుగును.

పై ప్రకటనకు గాను ది: 31-07-2019 న ఎటువంటి స్పందన రాని యెడల RFP స్వీకరించు తేదీని 03-08-2019 వరకు పొడిగించుటమైనది. ఇందులో కేవలం ఒక సంస్థ వారు, అనగా M/s. KPMG, Mumbai వారు మాత్రమే ఆసక్తి వ్యక్తపరచినారు.

పైన తెలిపిన సంస్థ సమర్పించిన RFPని విశ్లేషించి తగిన సాంకేతిక అర్హత కలిగి యున్నందువలన ది:05-08-2019 న Price Bid తెరుచుట జరిగినది. అందు ధర వివరములు ఈ క్రింది విధముగా వున్నవి.

| **Name of the project** | **Lum sum financial Quoted per Month in Rs.** |
|---|---|
| Selection of a Consulting Firm for establishment of Project Monitoring Unit (PMU) in Vijayawada Municipal Corporation, Vijayawada. | 6,60,000/- |
| GST @ 18% | 1,18,800/- |
| **Grand Total** | **7,78,800/-** |

RFP డాక్యుమెంటు ప్రకారము రూ.1,00,000/-లు Pocket Expenses చెల్లించి మిగిలిన మొత్తమును (అనగా రూ.7,78,800 – రూ.1,00,000/- = రూ.6,78,800) పని యొక్క పురోగతి గమనం మరియు ప్రగతి నివేదికల ప్రకారము చెల్లించుట జరుగును. ఈ పనిని 3 నెలల కాలమునకు చెల్లించుటకు కావలసిన మొత్తము రూ.7,78,800 x 3

అనగా రూ.23,36,400/-లు (GST మరియు రూ.1,00,000/-లు) పరిపాలనా ఆమోదము కొరకు ఉంచటమైనది.

కావున, పైన పేర్కొన్న పనిని చేపట్టుటకు M/s. KPMG, Mumbai వారికి అంగీకార పత్రము (LoA) ఇచ్చుటకు గాను ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(Rc.CE-125525/2019)

13/13- C.V.R.G.M.C High School నందు SSC విద్యార్థులకు ఉత్తమ ఉత్తీర్ణత కొరకు రెసిడెన్షియల్ క్యాంపును నిర్వహించడమైనది. అందులో 98 మంది విద్యార్థులు పాల్గొనినారు.

సదరు క్యాపు నిర్వహణ నిమిత్తము రూ.11,44,600/-లు ఖర్చునకు అనుమతి తీసుకొని అందులో రూ.5,80,000/-లు అడ్వాన్స్ గా శ్రీ పై.వి.వి.చంటి బాబు, యస్.జి.టి. గారు పేరున డ్రా చేయడమైనది.

ది.09.02.2019 నుండి ది.03.04.2019 వరకు క్యాంపు నిర్వహించడమైనది. క్యాంపు పూర్తి అగు నాటికి మొత్తము: రూ.12,82,118/-లు అయినవి. మిగిలిన బ్యాలెన్సు రూ.7,02,118/-లు శ్రీ. పై.వి.వి.చంటి బాబు, యస్.జి.టి గారికి చెల్లించవలసి ఉన్నది.

2019-20 బడ్జెట్ నందు నిధులు లేనందున RBF గా బడ్జెట్ శాంక్షన్ చేయుటకు అనుమతి కోరుచూ వ్రాసిన తీర్మానము స్థాయీ సంఘం వారి ముందు అనుమతికి సమర్పించడమైనది.

(Rc.K2-115988/17)

14/14- శ్రీ డి. శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ గారు తన అర్జీ నందు తను ది:05-03-2018 నుండి ది:22-03-2018 వరకు “Central Serous Retinopathy Left Eye” వైద్యము నిమిత్తము సంధ్య కంటి హాస్పిటల్, విజయవాడ నందు చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.12,200/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, వారి లేఖ సెం. ఆర్.సి.సెం.68/MR/G6II/19, తేది:02-03-2019 నందు శ్రీ డి. శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.8,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటేడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

తదుపరి శ్రీ డి. శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ వారు ది. 15-01-2019 న చనిపోయినారని అతని భార్య అయిన శ్రీమతి డి.లక్ష్మి గారు తెలియచేయుచూ సదరు ఆమె భర్తకు రావలసిన మెత్తమును తనకు ఇప్పించవలసినదిగా కోరుతూ సంబంధించిన ధృవపత్రములు సమర్పించిన దానిపై ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్.సి.సి7-118170/2019, తేది.30-06-2019 ద్వారా అనుమతించడమైనది.

కావున, ది సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.8,000/-లను (ఎనిమిది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీమతి డి.లక్ష్మి, భర్త. శ్రీ డి.శ్రీనివాసరావు, చనిపోయిన బిల్ కలెక్టర్ కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C7-135839/2018)

15/15- శ్రీ డి.శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ గారు తన అర్జీ నందు తను ది:14-07-2018 నుండి ది:18-07-2018 వరకు "CKD Stage 5 with Anaemia" వైద్యము నిమిత్తము సనరైజ్ హాస్పిటల్స్, విజయవాడ నందు చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.58,771/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు, గుంటూరు వారికి పంపగా, వారి లేఖ సెం. ఆర్.సి.సెం.APMR00006789/18/Dr.NTRVST/EHS/MR/19, తేది:11-03-2019 నందు శ్రీ డి.శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.56,311/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటేడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

తదుపరి శ్రీ డి. శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ వారు ది. 15-01-2019 న చనిపోయినారని అతని భార్య అయిన శ్రీమతి డి. లక్ష్మి గారు తెలియచేయుచూ సదరు ఆమె భర్తకు రావలసిన మెత్తమును తనకు ఇప్పించవలసినదిగా కోరుతూ సంబంధించిన ధృవపత్రములు సమర్పించిన దానిపై ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్.సి.సి7-118170/2019, తేది.30-06-2019 ద్వారా అనుమతించడమైనది.

కావున, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు, గుంటూరు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.56,311/-లను (యాభై ఆరు వేల మూడు వందల పదకొండు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీమతి డి.లక్ష్మి , భర్త. శ్రీ డి.శ్రీనివాసరావు, చనిపోయిన బిల్ కలెక్టర్ కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C7-135840/2018)

16/16- శ్రీ డి. శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ గారు తన అర్జీ నందు తను ది:16-12-2017 నుండి ది:21-12-2017 వరకు "Niddm Nephropathy with HTN with CKD-IV" వైద్యము నిమిత్తము అరుణ్ కిడ్నీ సెంటర్, విజయవాడ నందు చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.40,951/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, వారి లేఖ నెం. ఆర్.సి.నెం.70/MR/G6II/19, తేది:14-02-2019 నందు శ్రీ డి.శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.32,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

తదుపరి శ్రీ డి. శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ వారు ది. 15-01-2019 న చనిపోయినారని అతని భార్య అయిన శ్రీమతి డి. లక్ష్మి గారు తెలియచేయుచూ సదరు ఆమె భర్తకు రావలసిన మొత్తమును తనకు ఇప్పించవలసినడిగా కోరుతూ సంబంధించిన ధృవపత్రములు సమర్పించిన దానిపై ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్.సి.సి7-118170/2019, తేది.30-06-2019 ద్వారా అనుమతించడమైనది.

కావున, ది సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.32,000/-లను (ముప్పై రెండు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీమతి డి.లక్ష్మి, భర్త శ్రీ డి.శ్రీనివాసరావు, చనిపోయిన బిల్ కలెక్టర్ కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C7-135508/2018)

17/17- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.24-06-2019 నుండి ది.31-07-2019వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

18/18- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని పోలీస్ కంట్రోల్ రూమ్ ఎదురుగా గల YSR పార్క్ నందు ల్యాండ్ స్కేప్ (సాఫ్ట్ స్కేప్ & హార్డ్ స్కేప్ ) గా అభివృద్ధి పరుచుటకు గౌ. శ్రీ వెల్లంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర దేవాదాయ & ధర్మాదాయ శాఖామాత్యులు పార్కును పరిశీలించి తదనుగుణముగా పార్కును అభివృద్ధి పరచుటకు విజయవాడ నగరపాలక సంస్థ అధికారులకు తగు సూచనలు చేసి యున్నారు.

కావున, పైన తెలిపిన పార్కును అభివృద్ధి పరచుటకు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవడమైనది. ఈ పనికి అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No. | Name of Work | Est. Amount in Rupees |
|---|---|---|
| 1 | Detailed Estimate for development of Land scape ( Soft Scape & Hard Scape) works in YSR Park near Police Control Room, Vijayawada, Andhrapradesh. | 38,00,000 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ మరియు సమయానుభావము వలన టెండర్లు పిలువబడిన చర్యను ఆమోదిస్తూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘం వారి ముందు ఉంచటమైనది.
(H1-125399/2019)

19/19- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు పనిచేయు శ్రీ. ఏ.నూకరాజు బయాలజిస్ట్ నకు డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ కర్నూలు ప్రొమోషన్ పై వెళ్ళుటకు గాను ఈ ఆఫీసు నందు ది.23-02-2019 న రిలీవు చేయటమైనది. ఆర్.సి.సి1-113042/2013 ; E.No.14782, ది.25-07-2019 ద్వారా, బయాలజిస్ట్ పోస్ట్ ను భర్తీ చేయవలసినదిగా కమీషనరు మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను వారికి లేఖ వ్రాయడమైనది.

ఆర్.సి.ఎఫ్ 1-121659/2019 ది.02-08-2019 ద్వారా, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారికి బయాలజిస్ట్ పోస్టును భర్తీ చేయవల్సినదిగా లేఖ వ్రాయడమైనది.

కానీ బయాలజిస్ట్ పోస్టును ప్రభుత్వము ఇంకను భర్తీ చేయని కారణముగా, ఔట్ సోర్సింగ్ పద్ధతిపై ఒక్క రిటైర్డ్ బయాలజిస్ట్ లేక ఎం.ఎస్.సి, ఎంటమాలజి విద్యార్హత కల్గి, మినిమమ్ 3 సంవత్సరములు ఏదైనా ఒక ప్రముఖ పెస్ట్ కంట్రోల్ సంస్థ (చెదల నివారణ సంస్థ) తో పనిచేసిన అనుభవము మరియు ఆ సంస్థకు గత 3 సంవత్సరముల కాలములో ఆ సంస్థ మినిమమ్ ఒక కోటి టర్నోవర్ చేసి వుండవలెను. సదరు అర్హతలు కల్గిన వ్యక్తికి నెలకు రూ.20,000/-లు వేతనముగా చెల్లించుటకు మరియు 6 నెలలకు గాను రూ.1,20,000/-లు బడ్జెట్ ను ఆమోదించవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.F1-121659/2019)

20/20- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని కొన్ని ప్రదేశాలలో చెత్తను తొలగించుటకు గాను సాంకేతిక పరిజ్ఞానముతో భూ గర్భంలో నిలువ చేసి ఆ తరువాత సేకరించిన 3 క్యూబిక్ మీటర్ల సామర్థ్యము గల స్మార్ట్ బిన్నులను ఉపయోగించి క్రేన్ సహాయముతో తొలగించి డంపింగ్ యార్డునకు తరలించుచున్నాము.

కావున, అధికారులు మరియొక్క 5 వివిధ ప్రదేశములలో ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినారు. కావున, అధికారుల ఆదేశాల మేరకు 5 వివిధ ప్రదేశములలో ఏర్పాటు చేయుటకు గాను అంచనా తయారు చేయగా రూ.43,79,000/-లు వచ్చియున్నది.

కావున, 5 వివిధ ప్రదేశములలో 3 క్యూబిక్ మీటర్ల సామర్థ్యము గల స్మార్ట్ బిన్నులను ఏర్పాటు చేయుటకు రూ.43,79,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V1-128027/19)

21/21- విజయవాడ నగరపాలక సంస్థ నగరములో నుండి ఏలూరు కాలువ, బందరు కాలువ, రైవస్ కాలువ మరియు బుడమేరు ప్రవహిస్తున్నవి. ఈ కాలువలు గల లాకుల దగ్గర ఎక్కువ మొత్తములో ప్లాస్టిక్ వ్యర్థములు, చెత్త, గుర్రపు డెక్క మరియు ఇతర వ్యర్థాలు నిత్యము పేరుకుపోచున్నవి. పైన తెలియచేసిన వ్యర్థము నిలువ ఉండుట వలన నీరు కలుషితమవుచున్నవి.

కావున, వ్యర్థాలను ప్రొక్లైనర్ సహాయముతో తొలగించుటకు గాను ఒక్క ప్రొక్లైనర్ ను కొనుగోలు చేయమని అధికారులు ఆదేశించినారు.

అధికారుల ఆదేశాలను అనుసరించి ఆథరైజ్డు డీలర్ ద్వారా కొటేషన్ తీసుకొని ప్రొక్లైనర్ కొనుగోలుకై అంచనాలను తయారు చేయగా రూ.42,00,000/-లు వచ్చియున్నది.

కావున, ప్రొక్లైనర్ కొనుగోలుకై అంచనా వ్యయం రూ.42,00,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V1-128026/19)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

| | |
|---|---|
| నుండి:<br>శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,<br>సెక్రటరీ,<br>విజయవాడ నగరపాలక సంస్థ,<br>విజయవాడ. | టు:<br>మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,<br>నగరపాలక సంస్థ, విజయవాడ<br>మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి. |

తేది: 16-08-2019

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

***

ది.08-08-2019 గురువారం సాయంత్రం గం.04.30 ని.లకు జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు : అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.08-08-2019 గురువారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/2 | ఆమోదించడమైనది. |
| 2/3 | ఆమోదించడమైనది. |
| 3/4 | ఈ అంశమునకు సంబంధించిన Act / Bye-Laws మరియు గతములో ఏమైనా preceding cases ఉన్నచో సదరు అంశములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/5 | ఆమోదించడమైనది. |
| 5/6 | ఆమోదించడమైనది. |
| 6/7 | ఆమోదించడమైనది. |
| 7/8 | ఆమోదించడమైనది. |
| 8/9 | ఆమోదించడమైనది. |
| 9/10 | ఆమోదించడమైనది. |
| 10/11 | ఆమోదించడమైనది. |
| 11/12 | వాయిదా వేయడమైనది. |
| 12/13 | ఆమోదించడమైనది. |
| 13/14 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| సం./- జి.చంద్రయ్య,<br>సెక్రటరీ,<br>నగరపాలక సంస్థ, విజయవాడ. | సం./- ఎ.ఎండి. ఇంతియాజ్,<br>ప్రత్యేక అధికారి,<br>నగరపాలక సంస్థ, విజయవాడ<br>మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా. |

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

**ఎజెండా లోని ________________ వ అంశమునకు అనుబంధం:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.24-6-2019 నుండి 31-7-2019 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 24-6-2019 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-7-2019 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | జనరల్ ఫండ్స్ | | | | | |
| a | జనరల్ ఫండ్స్ | 5,78,28,137 | 31,87,22,371 | 37,65,50,508 | 20,06,73,106 | 17,58,77,402 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 7,80,96,078 | 1,20,78,957 | 9,01,75,035 | 2,14,07,319 | 6,87,67,716 |
| 2 | 14 వ ఆర్ధిక సంఘము (14th Finance) | 143,12,14,438 | 40,71,93,002 | 183,84,07,440 | | 183,84,07,440 |
| 3 | ఇతర ఫండ్స్ | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 14,044 | | 14,044 | | 14,044 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 2,09,843 | | 2,09,843 | | 2,09,843 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 16,38,04,819 | | 16,38,04,819 | | 16,38,04,819 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants) | 2,50,925 | | 2,50,925 | | 2,50,925 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 3,23,61,000 | | 3,23,61,000 | 13,000 | 3,23,48,000 |
| 6 | రే (RAY) | 1,12,13,000 | | 1,12,13,000 | | 1,12,13,000 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 64,72,000 | | 64,72,000 | | 64,72,000 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 16,52,556 | | 16,52,556 | | 16,52,556 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) | 24,30,433 | | 24,30,433 | | 24,30,433 |
| 10 | లబ్దిదారుల వాటా (జె .ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 83,62,576 | | 83,62,576 | | 83,62,576 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 28,01,000 | | 28,01,000 | | 28,01,000 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 6,01,966 | | 6,01,966 | | 6,01,966 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.24-6-2019 నుండి 31-7-2019 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 24-6-2019 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-7-2019 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 2,61,000 | | 2,61,000 | | 2,61,000 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 1,97,88,000 | | 1,97,88,000 | | 1,97,88,000 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 16,000 | | 16,000 | | 16,000 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 18 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 29,34,221 | | 29,34,221 | | 29,34,221 |
| 19 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 1,38,83,479 | 64,63,465 | 2,03,46,944 | 33,37,498 | 1,70,09,446 |
| 20 | హడ్కో సి యస్ ఆర్ ఫండ్స్ (HUDCO CSR) | 63,000 | | 63,000 | | 63,000 |
| 21 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,78,44,927 | | 2,78,44,927 | | 2,78,44,927 |
| 22 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 23 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 54,23,359 | | 54,23,359 | 21,85,837 | 32,37,522 |
| 24 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 10,13,019 | | 10,13,019 | | 10,13,019 |
| 25 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 26 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 1,43,67,020 | | 1,43,67,020 | | 1,43,67,020 |
| 27 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 2,51,46,918 | | 2,51,46,918 | | 2,51,46,918 |
| 28 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 2,855 | | 2,855 | | 2,855 |

| 24-6-2019 నుండి 31-7-2019 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| **వ.సెం.** | **జమలు** | **మొత్తం (రూ )** |
| 1 | పన్నులు | 20,44,34,202 |
| 2 | ఇతర పన్నులు | 4,78,62,639 |
| 3 | స్టాంపు డ్యూటీ, ఆన్ లైన్ బిల్డింగ్ అప్లికేషను ఫీజులు, ఇంటి పన్ను జి. ఐ.ఎస్ మొదలగునవి వి.యం. సి. పి. డి. అకౌంట్ (CFMS) నుండి వి.యం. సి జనరల్ ఫండ్ కు బదిలీ | 6,64,25,530 |
| | **మొత్తం** | **31,87,22,371** |
| | **<u>ఖర్చులు</u>** | |

| | | |
|---|---|---|
| 1 | జీత భత్యములు | 41,53,304 |
| 2 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మరియు కో ఆప్టేడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,30,507 |
| 3 | డ్వాక్రా మరియు సి.యం.ఇ.వై వర్కర్ల వేతనములు చెల్లింపులు | 2,78,11,515 |
| 4 | కాంట్రాక్టు వేతనములు | 13,26,040 |
| 5 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 1,07,35,747 |
| 6 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 2,51,20,825 |
| 7 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 21,06,635 |
| 8 | సీనరేజ్ ఛార్జీలు | 8,00,000 |
| 9 | డోజర్ అద్దె ఛార్జీలు | 4,75,807 |
| 10 | ఇ పి ఎఫ్ చెల్లింపులు | 2,39,49,325 |
| 11 | ఇ.ఎస్.ఐ | 62,22,639 |
| 12 | జి ఎస్ టి చెల్లింపులు | 56,46,020 |
| 13 | వ్యాట్ చెల్లింపులు | 2,58,564 |
| 14 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 6,82,036 |
| 15 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 9,06,145 |
| 16 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,27,800 |
| 17 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 10,99,301 |
| 18 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 84,516 |
| 19 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 2,41,285 |
| 20 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,42,800 |
| 21 | విద్యా శాఖ "సీ" బిల్లులు | 88,500 |
| 22 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 53,001 |
| 23 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 5,53,090 |
| 24 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,36,887 |
| 25 | వాహనముల అద్దె చెల్లింపులు | 13,70,427 |
| 26 | వాహనముల మరమత్తులు | 23,10,397 |
| 27 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 3,69,157 |
| 28 | టెలిఫోన్ బిల్లులు | 7,72,255 |
| 29 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 30 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 91,57,218 |
| 31 | లుబ్రికెంట్ ఆయిల్ కొనుగోలు | 3,09,750 |

| 24-6-2019 నుండి 31-7-2019 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| **వ.సెం.** | **జమలు** | **మొత్తం (రూ )** |
| 32 | లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ కొనుగోలు | 8,47,554 |
| 33 | పెట్రోల్ కొనుగోలు | 4,84,716 |
| 34 | ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లుల చెల్లింపు | 1,79,800 |
| 35 | టి.ఎ బిల్లులు | 37,612 |
| 36 | పెన్షనర్స్ మరియు గ్రాట్యుటి చెల్లింపుల కొరకు పెన్షన్ అక్కౌంట్ కు ట్రాన్స్ ఫర్ నిమిత్తం | 6,64,25,530 |
| 37 | ఆర్జితపు శెలవు నగదు చెల్లింపు | 29,307 |
| 38 | లీగల్ ఛార్జీలు | 4,98,570 |
| 39 | పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు వెడల్పులో కట్టడ నిర్మాణములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లింపు | 20,78,822 |
| 40 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి లైన్లు / స్తంభముల తరలింపు నిమిత్తం చెల్లింపులు | 12,50,261 |
| 41 | ఆర్ డబ్ల్యు ఎస్ లకు వి.యం.సి. వారి వాటా 50% శానిటేషన్ వేతనములు | 2,24,949 |
| 42 | ఎ.పి. అగ్రోస్ వారికి టైర్లు & ట్యూబుల నిమిత్తం అడ్వాన్సుగా చెల్లింపు | 9,65,492 |
| | | **20,06,73,106** |

సం/- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.